కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం ప్రత్యేక హోదా పైనే

పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం చేసేది ప్రత్యేక హెూదా పైనేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మంగళవారం స్థానిక క్షత్రియ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వై.ఎస్ షర్మిల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తొలి సంతకం ప్రత్యేక హెూదా పైనేనని రాహుల్ గాంధీ మాటిచ్చారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం విడిపోయేటప్పుడు ప్రత్యేక హెూదా 15 సంవత్సరాలు కావాలని చెప్పిన తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యేక హెూదా మాట ఎత్తని భారతీయ జనతా పార్టీతో పొత్తు ఏ విధంగా పెట్టుకున్నారో చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఎంపీలు ఎమ్మెల్యేలు ఒకేసారి రాజీనామా చేస్తే ప్రత్యేక హెూదా ఎందుకు రాదని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక హెూదా మాటే ఎత్తలేదు అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగులకు ఒక్క నోటిఫికేషన్ కూడా లేదని కొత్త పరిశ్రమలు కూడా కనీసం లేవన్నారు దేశవ్యాప్తంగా మెట్రో లైన్లు లేని రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. అభివృద్ధి జరిగిందంటూ చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎక్కడ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ ఒకరు కూడా గెలవని భారతీయ జనతా పార్టీకి టిడిపి, వైసిపి ఊడిగం చేస్తున్నా యన్నారు. మద్యపానాన్ని దశల వారీగా నిషేధిస్తానన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నేడు మద్యం అమ్మిన డబ్బులతోనే రాష్ట్రాన్ని నడుపుతున్నారన్నారు. గతంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మాత్రమే రాష్ట్రాన్ని పూర్తిగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అనంతరం సి డబ్ల్యూ సి సభ్యులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా టిడిపి వైసిపి ప్రభుత్వాలు గాలికి వదిలేసాయి అన్నారు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో విష జ్వరాలకు మరణాల సంఖ్య రోజుకు విపరీతంగా పెరుగుతుందన్నారు. గతంలో దివంగత రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. మాజీ కేంద్రమంత్రి జెడి శీలం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలను గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ కు దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు ఇప్పటినుండే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు రఘు వీరారెడ్డి, కొప్పులి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అవినాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు నాగ మధు యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డోల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల పేరిటే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : మహిళల పేరిటే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చైర్ పర్సన్ బంగారు సరోజిని వెల్ల డించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాల యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా వైఎస్ఆర్ ఆసరా పథకం లాంచింగ్ కార్య క్రమాన్ని మంగళవారం వీక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బంగారు సరోజిని మాట్లా డుతూ వైఎస్ఆర్ ఆసరాతో వ్యాపారాలు చేసి సభ్యులు ఆర్థిక పరిపుష్టి కావాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, మెప్మా సిఎంఎం దన్నాన గోవింద పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ కి జూనియర్ లైన్ మేన్ మృతి

విశాలాంధ్ర - నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం గుషిణి సచివాలయం జూనియర్ లైన్ మేన్ రెడ్డి కోటరావు విద్యుత్ షాక్కి గురై మంగళవారం ఉదయం మృతిచెందారు. విద్యుత్ లైన్ మారస్తుండగా హెచ్ టి వైర్లు తగిలి విద్యుఘాతానికి అక్కడక్కడే మృతి చెందారు. సంఘటనా స్థలానికి నెల్లిమర్ల పోలీసులు చేరుకుని శవ పంచానామ నిర్వహించారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని జిల్లా కేంద్రానికి తర లించారు. కేసు నమోదు చేసి నెల్లిమర్ల ఎస్ఐ డి రామగణేష్ దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయస్థాయి క్యాట్ ఒలింపియడ్లో బొబ్బిలి శ్రీ చైతన్య హవా ...!

విశాలాంధ్ర - బొబ్బిలి : విద్యార్థులలో గల విజ్ఞానాన్ని వెలిక తీయడానికి, విద్యార్థుల ఉజ్వల భవితకు ఊత ములైన, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ నందు విద్యార్థుల నాలెడ్జును పరీక్షించ దానికి, జాతీయస్థాయిలో ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (క్యాట్ ఒలింపియాడ్) జాతీయ స్థాయి పోటీ పరీక్షలో, చిరస్మరణీయమైన విజయాలను తన శాశ్వత చిరునామాగా మార్చుకున్న స్థానిక బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులు 26 మంది క్యాష్ బహుమతిని, 75 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ను, 189 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించడమే కాకుండామ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ విభాగమునందు 13 విద్యార్థులు 20 వేల రూపాయల నగదు బహుమతిని, ఫిజిక్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ విభాగమునందు 6 విద్యార్థులు 7 వేల రూపాయల నగదు బహుమతిని, కెమిస్ట్రీ ఆటిట్యూడ్ టెస్ట్ విభాగమునందు 7 విద్యార్థులు 8 వేల రూపాయల నగదు బహుమతిని మొత్తంగా మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ మూడు విభాగాలలో 35 వేల నగదు బహుమతులను గెలుపొందడమే కాకుండా వ్యక్తిగతంగా 3వేల రూపాయల నగద బహుమతిని ఒకరు, 2వేల రూపాయల నగద బహుమతిని 7 మంది, 1వేయి నగదు బహుమతిని 18 మంది విద్యార్థులు సాధించి, ఎంటైర్ సి బ్యాచ్ విభాగంలోనే బొబ్బిలి శ్రీ చైతన్య మొదటి స్థానంలో నిలవడం హర్షించదగిన విషయం. ఇంతటి అఖండ విజయాన్ని సాధించిన విద్యార్థులను అందులకు సర్వశక్తుల కృషిచేసిన మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ బొబ్బిలి శ్రీ చైతన్య ఉపాధ్యాయులను అభినందిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ కోట మురళీధర్ గతకాలమునందు వివిధ సంవత్సరాలలో నిర్వహించిన క్యాట్ ఒలింపియాడ్ పోటీ పరీక్ష నందు బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులు నెలకొల్పిన రికార్డులను మరల బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులే తిరగరాసే విధముగా ఉపాధ్యాయులు విద్యార్థులు తీర్చిదిద్దడం అనేది బొబ్బిలి శ్రీ చైతన్య సామర్థ్యానికి ఇదొక గొప్ప నిదర్శనమని ఈ విజయాన్ని కొనియాడారు. ఇందులకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రుల పాత్ర కూడా అభినందించదగినదని కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ గోన చంద్రశేఖర్ని, పాఠశాల డీన్ దుర్గాప్రసాద్ని, సి విభాగపు ఇన్చార్జి ప్రసాద్ ని, సహాయకు డీన్ పాదాల నాయుడు ని మాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ హెచ్ఓడి లు సింహాచలం నాగేంద్ర అప్పల నాయుడుని ప్రిన్సిపల్ మురళీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను, బొబ్బిలి శ్రీ చైతన్య బ్రాంచ్ను, ఏజీఎం సురేష్, ఆర్ ఐ శ్రీనివాస్, కోఆర్డినేటర్ బాలరాజు ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.

కులగణనపై నిర్లక్ష్యం వద్దు

డిఎల్డివో నిర్మలాదేవి సూచన

విశాలాంధ్ర - జామి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న కులగణనను సిబ్బంది అంతా ప్రత్యేక శ్రద్ధ వహించి సర్వే చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని డిఎల్డివో జి.ఎస్. నిర్మలాదేవి సచివాలయ సిబ్బందికి, పంచాయతీ సిబ్బందికి సూచించారు. మంగళ వారం ఆమె జామిలోని సచివాలయం-1,3లను, పంచా యతీ కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసారు. గ్రామంలో జరుగుతున్న కులగణనసర్వేను పరిశీలన చేసారు. వీటితోపాటు సచివాలయాలలో అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివా లయాల నిర్మాణాలు పూర్తి అయ్యాయో లేదో తెలుసుకున్నారు. జామిలోని సచివాలయ సిబ్బంది విధుల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేసారు. మండలంలోని పలు వివరాలను, కుల గణన వివరాలను ఇవోపిఆర్డి శ్రీదేవి ఆమెకు వివరించారు.

పేదల ఆరోగ్య భరోసా ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - గజపతినగరం : నిరుపేదల ఆరోగ్య భరోసా జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం అని గజపతి నగరం జడ్పిటిసి గార తౌడు అన్నారు. మంగళవారం గజపతినగరం మండలంలోని కెంగువ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని గార తౌడు ప్రారంభించారు. ఈ సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండల సురప్పడు వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు లంక శ్రీనివాసరావు లంక గణేష్ ఎంపీటీసీ సునీత ఉపసర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రి చెయ్యాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర - గరివిడి : చంద్రబాబు నా యుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర ప్రజలుకు మంచి జరుగు తుందని చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కిమిడి నాగార్జున అన్నారు. మంగళ వారం గదబవలస లో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలు భవిష్యత్తు కోసం ఆలోచన చేసే ప్రజా నేత చంద్రబాబు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ఓటమి తథ్యమని, రాష్ట్రంలో వైసిపికి భంగపాటు తప్పదన్నారు. రాష్ట్రంలో ఫాక్షనిస్ట్ మనస్తత్వం ఉన్న వ్యక్తి పాలన చేస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైకాపాకు గుణపాఠం చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలోదేశం నాయ కులు పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, మీసాల సూం ప్పడు, గొట్టిముక్కల సత్తిరాజు, దిండి రమేష్ పాల్గొన్నారు.

భీమిలి సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - తెర్లాం : విశాఖపట్నం భీమిలిలో ఈ నెల 27వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఉత్తరాంధ్ర వైసీపీ శ్రేణులతో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు పిలుపు నిచ్చారు. మంగళవారం తెర్లాం మండల ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో 175/175 నియోజకవర్గాల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళు న్నారని అందులో భాగంగానే ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల శంఖారావం పురించనున్నారు. కావున బొబ్బిలి నియోజకవర్గం నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, జడ్పీటీసీ గర్బాపు రామారావు, ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మదాసు శేషగిరి, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, పాల్గొన్నారు.

విద్యావ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - దత్తిరాజేరు : జిల్లా పర్యటనలో భాగంగా మండల పరిధిలో గల ఇంగిలాపల్లి గ్రామం లో ఉన్న పాఠశాల ను రాష్ట్ర ఫుడ్ కమీషనర్ బి. కాంతారావు మంగళవారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . విద్యావ్యవస్థ అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా చేపట్టిన వంటలను పరిశీలించి రుచి చూసి, నాణ్యత పై దృష్టి సారించాలని, అలాగే రికార్డులు సక్రమంగా లేవని ఆశహనం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కొరకు చర్యలు చేపడుతుందని ఈ నేపథ్యంలో పాఠశాలల, అంగన్వాడి కేంద్రాలు, రేషన్ డిపోలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తదితర వాటిపై ఆకస్మిక తనిఖీల్లో భాగంగా విచ్చేయడం జరిగిందని స్థానిక విలేకరులతో తెలిపారు. అనంతరం వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు తన గృహానికి ఆహ్వానించి సాలువుతో సత్కరించారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీపురుపల్లి : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం చీపురు పల్లిలో ఘనంగా జరిగాయి. స్థానిక కార్యా లయంలో విజయ నగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు జరిపారు. ఈ సంద ర్భంగా భారీ కేకును నాగార్జున కట్ చేసి.. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రానికి నారా లోకేష్ లాంటి యువనాయకత్వం అవసర మన్నారు. సుదీర్ఘ పాదయాత్ర సమయంలో అన్ని వర్గాల ప్రజలతో ఆయన మమేకమయ్యారని, వారి కష్టాలను కళ్లారా చూసి చలించిపోయారని తెలిపారు. వారికి తానున్నానన్న భరోసా ఇచ్చారని చెప్పారు. కష్టకాలంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, వారిలో ధైర్యం నింపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని నాగార్జున చెప్పారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు రౌతు కాము నాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, దన్నాన రామ చంద్రుడు, చనమల మహేశ్వర రావు, తాడ్డే సన్యాసి నాయుడు, సారేపాక సురేష్ బాబు, రెడ్డి గోవింద, బలగం వెంకట రావు, మహంతి అప్పలనాయుడు, మండల చంటి, కెంగువ ధనుంజయ నియోజకవర్గ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైజుస్ కంటెంట్ ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర - భోగాపురం : మండలంలో రెడ్డి కంచెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో 47 మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబులను పంపిణి చేసారు. పేద పిల్లలుకు నాణ్యమైన విద్య అందించాలని, అలాగే ఉన్నత చదువులు చదవాలనే ఆకాంక్షతో ఈ టాబ్లు పంపిణి చేసి జగన్మోహన్ రెడ్డి విద్యలోఉన్నత ప్రమాణాలను నెలకొల్పారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.సత్యనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ వంశీ రెడ్డి, స్కూల్ చైర్మన్, శీరపు నర్సింగ్ రావు, వైస్ చైర్మన్ శీరపు పద్మ, బొల్లింకల చిన్నయ్య రెడ్డి, శీరపు నర్సింగ్ రావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

జిపిడిపి శిక్షణ కార్యక్రమాలు నిర్వహణ

విశాలాంధ్ర - సీతానగరం : ప్రభుత్వము నిర్దేశించిన తొమ్మిది సుస్థిరాభివృద్ధిలక్ష్యాలను 2030నాటికి సాధించడానికి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయని ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ మామిడి బాబ్జిలు తెలిపారు.మంగళవారం జరిగిన రెండో రోజు జిపిడిపి శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సర్పంచులకు, ఉప సర్పంచులకు, ఎంపీటీసీలకు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,డిజిటల్ అసిస్టెంట్లకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు నిర్వహించే శిక్షణ కార్యక్రమంను వారు ప్రారంభం చేశారు.శిక్షణ కార్యక్రమ అవశ్యకతని ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ లు తెలిపారు.2024-25 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసి గ్రామ సభ ఆమోదం పొంది ఈగ్రామ స్వరాజ్ వెబ్ సైట్ నందు అప్ లోడ్ చేయాలని రిసోర్స్ పర్సన్లు బడే మనోహర్, శషిభూషణరావు, శ్రీనివాసరావులు తెలిపారు. విద్యా ప్రణాళికగూర్చి మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచులు, ఉప సర్పంచులు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

సేంద్రియ వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - కురుపాం : ప్రకృతి వ్యవసాయం చేయడం వలన రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించ వచ్చు అని జిల్లా ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ జి.అన్నపూర్ణ అన్నారు. మంగళవారం జియ్యమ్మవలస మండలంలోని కన్నపుదొర వలస గ్రామంలో జొన్న పంట వేసే రైతులకు సామూహిక అగ్నాస్త్ర కషాయం తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ జొన్న పంటలో కత్తెర పురుగు నివారణక ఈ కషాయం తయారుచేసుకొని వాడుకోవడం వల్ల జొన్నపంటలో ఖర్చు తగ్గించు కొన్ని దిగుబడులు పెరుగుతాయని ఈ కషాయానికి కావలసిన పదార్థాలు 1 ఎకరాకు, 10కేజీలు వేపాకు, 10లీటర్లు ఆవుమూత్రం,1 కేజీ పచ్చి మిరప కాయలు, 1/2కేజీ వెల్లుల్లి, 1/2 కేజీ పొగాకు , అన్ని వేరు వేరుగా రుబ్బి, మూత్రంలో కలిపి మరగబెట్టి, 3సార్లు పొంగు వచ్చేవరకు మరగనివ్వాలని తరువాత జొన్న పంటలో 25రోజులు పంట కాలంలో 1 ట్యాంకునీటిలో 1/4లీటరు కషాయం కలిపి పిచికారి చేసుకోని,50నుంచి 60 రోజులు కాలంలో 1ట్యాంకు నీటిలో 1/2కషాయం కలిపి పిచికారి చేసుకుంటే కత్తెర పురుగు నివారణ జరుగుతుందని ప్రతీ రైతు ఇలా చేసుకోవడం వలన జీవన ఆర్థిక స్థితిగతులను మెరుగుపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వై .కృష్ణ ,ఎం మోహన దాస్, రైతులు అప్పల నాయుడు, స్వామి నాయుడు, సన్యాసి నాయుడు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పారమ్మ కొండ మీద నుండి జారి యువకుడు మృతి



విశాలాంధ్ర - పాచిపెంట : పారమ్మ తల్లి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు యువకుడు కొండపై నుండి కాలుజారి కిందకి పడి పోవడంతో మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు వివరాలు ప్రకారము సాలూరు మండలమ్ కూర్మ రాజుపేట గ్రామానికి చెందిన ఆ ప్పికొండ మురళి(18) అతను మేనల్లుడైన బి గణేష్ కలిసి ఈరోజు ఉదయం కూర్మరాజుపేట నుండి పారమ్మ తల్లిని దర్శించు కునేందుకు పాచిపెంట మండలం పనుకువలస సమీపంలో గల పారమకొండకు వచ్చి తల్లి దర్శనం అనంతరము ఫోటోలు తీసుకొనందుకై తన మేనల్లుడ గణేష్ కు సెల్ ను ఇచ్చి చివరన నిలబడి మురళి కి గణేష్ ఫొటోస్ తీస్తుండగా మురళి కి లోబీపీ కావడంతో కళ్ళు తిరిగి కొండ మీద నుండి కిందకి పడిపోవడంతో ముఖానికి వెనక వీపు కాళ్ళకి తలకి తీవ్ర గాయాలు తగలడంతో మురళి మృతి చెందినట్లు తండ్రి అప్పికొండ శంకర్ రావు పాచిపెంట పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నారాయణరావు విలేకరులకు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సైతెలిపారు.

ముగిసిన శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - బెలగాం : జన విజ్ఞాన వేదిక, పీపుల్స్ హెల్త్ సొసైటీ ఆధ్వ ర్యంలో "ప్రాథమిక చికిత్స"పై గిరిజన సామాజిక భవ నంలో నిర్వహించిన అవగాహన శిక్షణా తరగతులు మంగళవారం ముగిసాయి. సోమ, మంగళవారాల్లో జరిగిన ఈ శిక్షణా తరగతుల్లో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, పార్వతీపురం, కొమరాడ, సీతంపేట మండ లాలకు చెందిన 30మంది గిరిజన యువతీ యువకులు పాల్గొన్నారు. వారికి జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సుజాత, యోహాను, ప్రాణిగ్రాహిలు శిక్షణను అందించారు. పాము కాటు, వడ దెబ్బ, విద్యుత్ సాక్ చెట్టుపై నుండి కింద పడిన సమయంలో, జ్వరాలు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఎటువంటి ప్రాథమిక చికిత్స అందించాలనే విషయాలపై అవగాహన కల్పించారు ఇంజక్షన్ చేయడం నేర్పించారు. గుండె ఆగిన సమయంలో సిపిఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎంవిఆర్ కృష్ణాజీ, డిఎఓ ఎ. ధనలక్ష్మి చేతుల మీదుగా ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు పి.రంజిత్ కుమార్, డి.చంద్రమౌళి, కె. చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పాడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

విశాలాంధ్ర - కురుపాం : మండలం లోని పొడి లో జగనన్న ఆరోగ్య సురక్ష (2.0) వైద్య శిబిరం రేగింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఈసందర్భంగా వివిధ గ్రామాల నుండి వైద్య శిబిరం నకు వచ్చిన 405 మందికి డా శంకరరావు ,డా రాజేంద్ర, డాక్టర్ అభినవ్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి బిపి షుగర్ , మలేరియా, టిబి, డెంగీ, రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పొడి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల కు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఆరోగ్య విద్యపై విద్యార్థులు కు అవగాహన కల్పించారు. పౌష్టికాహారం , శారీరక, పరిశీలించాలి పరిశుభ్రత పై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రమణ, లేబ్ టెక్నీషియన్ బి.రాము, వైద్య సిబ్బంది లక్ష్మి, అనితా, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

కార్మిక సెస్ వసూలు చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : ప్రభుత్వ, ప్రైవేట్ భవన నిర్మాణ యజమానుల నుంచి సెస్ ను విధిగా వసూలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భవన, ఇతర నిర్మాణాల కార్మికుల సంక్షేమ సెస్ వసూలుపై సంబంధిత అధికారులతో జెసి సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భవన నిర్మాణాలు చేపట్టే యజమానులు మార్కెట్ విలువ ప్రకారం ఒక శాతం సెస్ ను విధిగా చెల్లించాలని స్పష్టం చేశారు. కార్మికశాఖకు ఆన్లైన్ ద్వారా గానీ, చలానా రూపంలో గానీ చెల్లించేందుకు అవకాశం ఉందన్నారు. కార్మికశాఖ అధికారులు ఈ విషయాన్ని భవన నిర్మాణాలు ప్రారంభించే సమయంలోనే యజమానులకు అవగాహన కల్పించి సెస్ ను వసూలు చేయాలని సూచించారు. వసూలు చేసిన సెస్ ను కార్మిక సంక్షేమ బోర్డుకు జమ చేయాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరంగా పంచాయతీ రాజ్ శాఖ, పురపాలక సంఘాలు, పారిశ్రామిక శాఖ, జిల్లా పరిషత్ తదితర శాఖలు ఈ ఆర్థిక సంవత్సరంలో వసూలు చేసిన సెస్ వివరాలను జాయింట్ కలెక్టర్ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఆయా శాఖల నేతృత్వంలో జరుగుతున్న పనుల వివరాలను వారం రోజులలో సమర్పించాలని ఆదేశించారు. ఇంచార్జి జిల్లా కార్మికశాఖ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పనులు చేస్తున్న శాఖలు ప్రతి నెల కార్మిక శాఖకు నివేదికలు అందజేయాలన్నారు. 2014 జూన్ 2వ తేదీ నుండి శాఖలు నివేదికలు అందజేయాలని తద్వారా వాటి సమన్వీకరణ చేయడం జరుగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమీషనర్ కె. రామకృష్ణరావు, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీలు జివివి సత్యనారాయణ, పే అండ్ అకౌంట్స్ అధికారి పి. చంద్రశేఖర్, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారి ఎస్. వేణు గోపాలరావు, జిల్లా పరిశ్రమల అధికారి ఎంవి కరుణాకర్, జిల్లా గనులశాఖ అధికారి కె. శ్రీనివాసరావు, జిల్లా ఖజానా అధికారి ఎ.మన్మథ రావు, పార్వతీపురం, సాలూరు ముని సిపల్ కమీషనర్లు జె.రామ అప్పలనాయుడు, జయరాం, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతోనే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను

డిప్యూటీ సిఎం రాజన్నదొర

విశాలాంధ్ర - మక్కువ : శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారి ఆశీస్సు లతోనే నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక య్యానని డిప్యూటీ సిఎం రాజన్న దొర అన్నారు.మంగళవారం పోలమాంబ తల్లి దర్శనం అనంతరం మీడియా మిత్రులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంబర పండగను రాష్ట్ర పండగ గా ప్రభుత్వం గుర్తించడం మనందరి అదృష్టం అన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో సమ్మక్క - సారలమ్మ జాతర తరువాత రెండవ అతిపెద్ద గిరిజన జాతరగా శంబర నిలిచిందన్నారు. తన చిన్నతనమంతా అమ్మవారి ఒడిలోనే గడిచిందని, పాఠశాల విద్యను శంబర గ్రామంలో అభ్యసించానన్నారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ, చత్తీస్గఢ్, ఒడిషా రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తుల సౌకర్యార్థం మౌళిక వసతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఆయనవెంట వైకాపా సీనియర్ నాయకులు మావుడి. రంగునాయుడు, దండి. శ్రీనివాసరావు, ఎఎంసి ఛైర్పర్సన్ దండి. అనంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ టైపిస్టులు స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - పార్వతీపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ టైపిస్టులు స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ యొక్క నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ను డిఆర్ఓ జె. వెంకట రావు ఆవిష్కరించారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం జిల్లా రెవిన్యూ అధికారి చాంబరులో జరిగిన డైరీ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమంలో డిఆర్ఒ జె. వెంకటరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ టైపిస్టులు స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ టైపిస్టులు స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ సంఘం పూర్వపు శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు పి. మణి ప్రభాకర్, అదనపు కార్యదర్శి ఎ. ధర్మారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎపిజెఎసి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు, ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జి. శ్రీరామమూర్తి (తహశీల్దారు), ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, కలెక్టరేట్ విభాగం అధ్యక్షులు ఆర్. ఉమామహేశ్వరరావు (తహశీల్దారు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్ట్ మరియు స్టెనోగ్రాఫర్ల సంఘం, శ్రీకాకుళం డివిజన్, పార్వతీపురం మన్యం జిల్లా ఇంచార్జ్ పి. మణిప్రభ, సంఘ ఇతర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఎన్నికల శంఖారావం సభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఈనెల 27వ తేదీన భీమిలిలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, సీఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేస్తున్న మొట్టమొదటి ఎన్నికల శంఖారావం సభను జయప్రదం చేయాలని పార్టీ క్రియాశీలక నాయకులు, సర్పంచులు, ఎంపిటీసీలు, గృహ సారథులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 30న డ్వాక్రా ఆసరా, ఫిబ్రవరి 5న జరగనున్న వైఎస్సార్ చేయూత కార్యక్రమాల్లో గ్రామాల వారీగా నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే కడుబండి సూచించారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో పోటీ చేసిన వార్డు సభ్యులు, గెలిచిన వార్డు సభ్యులు, గృహ సారథులు, వాలంటీర్లు, క్రియాశీలక సభ్యులు, వివిధ పదవుల్లోని నాయకులు, కార్యకర్తలు, క్రీడల్లో పాల్గొంటున్న యువకులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను సమాయత్తం చేసి మండలానికి 6వేలకు తగ్గకుండా భీమిలి సభకు ఈనెల 27న మధ్యాహ్నం 1గంటకు బయలు దేరించాలని, ఇందుకు అవసరమైన బస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు క్రియాశీలక నాయకులకు సూచించారు. ఇక భీమిలి సభలో నియోజకవర్గ పరిధి నుండి హాజరైన పార్టీ కార్యకర్తలు, నాయకులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడతారని వెల్లడించారు. అందుకుతగ్గ ఏర్పాట్లు సభలో చేస్తున్నారన్నారు. సుమారు సంవత్సరంన్నర కరోనా పట్టి పీడించినప్పటికీ.. ఆర్థిక కుంగుబాటు ఉన్నప్పటికీ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. అలాగే భీమిలి సభకు అత్యధిక సంఖ్యలో అందరినీ తీసుకుని వచ్చి విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, యువజన మండల అధ్యక్షుడు అల్లు సుధీర్, రేషన్ డీలర్ల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ రెహ్మాన్, సీనియర్ నేత సేనాపతి చంద్రరావు, మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీ టీసీలు, గృహ సారథులు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏకైక పుత్రుడు తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి కేక్ కట్ చేసి చాలా ఘనంగా కార్యక్రమాన్ని జరి పారు. తర్వాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులను పరామర్శించి పండ్లు, రొట్టెలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వెంపటపు భారతి, పాడి సుదర్శన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

సాలూరు తెదేపాలో ముదిరిన వర్గపోరు

మామిడిపల్లిలో తేజోవతి ఫ్లెక్సీలు చించివేత

తేజోవతి ఫోటో స్థానంలో సంధ్యారాణి ఫోటో అతికింపు

విశాలాంధ్ర- సాలూరు రూరల్ : సాలూరు నియోజకవర్గం లో తెదేపా నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు తీవ్రస్థాయికి చేరుకుంది. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇంఛార్జ్ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.పి.భంజ్‌దేవ్ మధ్య గత కొన్నాళ్లుగా ఉన్న వర్గపోరు సంక్రాంతి మరియు శంబరపోలమాంబ జాతర పురస్కరించుకొని మామిడిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల చించివేయడంతో మరోసారి వారిమధ్య ఉన్న విభేధాలు బహిర్గతమయ్యాయి. నూతన సంవత్సర వేడుకలలో తేజోవతి అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలను తెదేపా ఆశావహురాలిగా భంజ్‌దేవ్ వర్గం నియోజకవర్గం లో కార్యకర్తలకు,ముఖ్యనేతలకు పరిచయం చేశారు. అప్పటి నుండి వీరిమధ్య వివాదం మరింత ముదిరింది. మామిడిపల్లి గ్రామంలో భంజ్‌దేవ్ వర్గానికి చెందిన తేజోవతి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తుతెలియని వ్యక్తులు చించివేశారు. అంతే కాకుండా మరొక ఫ్లెక్సీలో తేజోవతి ఫోటో స్థానంలో సంధ్యారాణి ఫోటోను అతికించారు. భంజ్‌దేవ్ వ్యతిరేక వర్గం ఈ చర్యకు పాల్పడి ఉంటుందని భంజ్ వర్గీయులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో తెదేపా అభ్యర్థులు వరుసగా మూడు పర్యాయాలు ఓటమి చెందడంతో ఈ దపా జరుగు ఎన్నికలలో కలసిమెలసి పనచేసి విజయం సాధించాలని అధిష్టానం సూచనలు ఉన్నప్పటికీ నేతల మధ్య ఉన్న విభేదాలు ఇటువంటి సందర్భాలలో బయటపడుతున్నాయి.

అంగన్వాడీలు సమ్మె విరమిణ

విశాలాంధ్ర - కురుపాం : దీర్ఘకాలిక సమస్యలు పై రాష్ట్ర వ్యాప్తంగా 42నిరసన దీక్షలు చేపట్టిన అంగన్వాడీ కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడం తో మంగళవారం విధుల్లో చేరారు. సమ్మె కారణంగా 42 రోజులుగా పౌష్టికాహారం అందకపోవడంతో బాలింతలు, గర్భి ణీలు, పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు 43వ రోజు ప్రభుత్వంతో చర్చలు సఫలమవ దంతో మంగళవారం అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులైన గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పాలు ,గుడ్లు , పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లా డుతూ అంగన్వాడీలు సమ్మె చేస్తున్న సమయంలో పౌష్టికాహారం అందక ఇబ్బందులు పడ్డామని నేడు కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్స్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

విశాఖలో వేడుకగా పుస్తకావిష్కరణ మహోత్సవం

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బానాది ప్రాథమి కోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న ప్రముఖ రచయిత్రి గంపా శ్రీదేవి రచించిన శ్రీగురు శతకం, నట సార్వభౌమ నందమూరి శతక మంజరి పుస్తకావిష్కరణ మహోత్సవం విశాఖ లోని పౌర గ్రంథాలయంలో వేడుకగా జరిపారు. మల్లాది సోమేశ్వరశర్మ సభాక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిరియాల సత్యదుర్గ వినాయక ప్రార్థనతో ప్రారంభించిన సభలో మల్లాది సోమేశ్వరశర్మ మాట్లడుతూ ఉద్యోగ రీత్యా ఉపాధ్యాయురాలుగా రాణిస్తూ ఇప్పటి వరకు గంపాశ్రీదేవి నాలుగు శతకాలతో పాటు అనేక కవితలు కథలు పాటలు, నాటికలు, సన్మాన పత్రాలు రచించి తెలుగు రాష్ట్రాలలోనీ అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకుందన్నారు. ఇంకా ఈమె రచనలను కొనసాగిస్తూ శత శతకాలు రచించాలని ఆయన ఆశీర్వదించారు. గంపా శ్రీదేవిగా ప్రాచుర్యం పొందిన ఈమె గంప నిండా శతకాలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా వ్యవహరించిన సుదర్శనం సీతారామ కుమార్, ముఖ్య అతిథి నండూరి రామకృష్ణ, విశిష్ట అతిథి వేదాల గాయిత్రి దేవి, ఆత్మీయ అతిథి నాంచారయ్య , శ్రీగురు శతక సమీక్షకులు కొమ్మనమంచి వేంకట భవానీ శంకర్, నట సార్వభౌమ నందమూరి శతకమంజరి సమీక్షకులు బోడా రజని తదితరులు పాల్గొని తెలుగు గొప్పతనం పద్యాలు గురుంచి సులభ శైలిలో రచన చేశారని సామాన్యులకు సైతం అర్థం అయ్యే విధంగా ఉందని రచయిత్రి శ్రీదేవిని వక్తలంతా కొనియాడారు. గ్రామంలో టీచర్ గా పని చేస్తున్న శ్రీదేవి ప్రతిభా పాటవాలను గుర్తించిన గ్రామ సర్పంచ్ కర్రి యశోద, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు ఆమెను అభినందించారు.

హరిరామజోగయ్యని కలిసిన గురాన అయ్యలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మాజీ మంత్రి చేగొండి హరిరామజోగయ్య ను పాలకొల్లులో ఆయన నివాసంలో జనసేన నేత గురాన అయ్యలు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయ అంశాలు, విజయనగరం జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై వారు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సంద ర్భంగా హరి రామజోగయ్య ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితులు, ఓటర్ల అవగాహనలను ప్రభావితం చేసే ముఖ్యమైన అంశాలపై తన అభిప్రాయాలను తెలియజేశారు.

అంగన్వాడీ అక్కచెల్లెమ్మల పోరుబాట విజయం

విశాలాంధ్ర - గజపతినగరం : అంగన్వాడీలు సమ్మె చేసి 43 రోజులు అయ్యి ఎన్నో నిర్బంధాలకు బెదిరింపులకు ఏమాత్రం లొంగకుండా ఐక్యమత్యంగా పోరాటం సాగించి రాష్ట్ర నాయకత్వం నిరాహార దీక్షలు చేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం అలాగే ప్రభుత్వం చలో విజయవాడకు వెళ్లకుండా సతవిధాల అడ్డుకోవడం వంటి కార్యక్రమం టెర్మినేషన్ ప్రక్రియ ని దాటుకొని ముందుకు సాగడం వలన ప్రభుత్వం చర్చించి డిమాండ్లను సానుకూలంగా పరిష్క రించేందుకు జీవోలు మరియు హామీలు ఇవ్వడం జరిగింది దీనితో సమ్మె విరమించి మంగళవారం నుండి విధుల్లోకి హాజరు అవుతామని ప్రకటించారు ఐక్యమత్యంతో మీరోచిత పోరాటం చేసి చారిత్రాత్మక ఘట్టం ను అంగన్వాడీలు లిఖించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ లక్ష్మి ప్రాజెక్టు అధ్యక్షులు ఎం సుభాషిని సెక్టార్ లీడర్లు నాగమణి సన్యాసమ్మ నరసమ్మ దమయంతి రాణి రమణమ్మ పద్మ లతోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి హరికృష్ణ వేణి పాల్గొన్నారు

శృంగవరపుకోట : శృంగవరపుకోట ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీలు బుధవారం నుంచి విధులకు హాజరుకానున్నామని సిడిపిఓ ఉమకు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు కోరిన డిమాండ్లు అన్నింటిని పరిష్కరిస్తానని ఇచ్చిన హామీతో నేడు సమ్మెను విరమించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ అంగన్వాడీలు తమన్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం సాగిన పోరుబాట 42 రోజులు ఎటువంటి ఒత్తిళ్లకు భయపడకుండా పోరు కెరటాలై ముందుకు సాగి విజయ కేతనం పొందారని తెలిపారు. చివరకు ప్రభుత్వం తలవంచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ముందుకువచ్చిన ప్రభుత్వం అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి అనేక కుయుక్తులు పన్నిన ప్రభుత్వం చివరకు ఉద్యమాలకు తలవంచి దిగిరాక తప్పలేదు. ఉద్యమాల ముందు ఏకుయుక్తులు నిర్బంధాలు చెల్లుబాటు కావనడానికి ఇంతకన్నా పెద్ద ఉదాహరణ ఏమి చెప్పనక్కర్లేదని గుర్తు చేశారు. ఎర్రజెండా బిడ్డలకు ఎర్రజెండా నీడలో ఉన్న ప్రజలకు మతోన్మాద బూర్జువా పాలకులు ఏమి చేయలేరని చెప్పడానికి ఈచిన్న ఉదాహరణ చాలన్నారు. మన అంగన్వాడీలు 42 రోజులు పోరుబాటలో మూడుప్రాణాలను త్యాగం చేసి డిమాండ్లను పరిష్కరించుకున్నారని ప్రకటించారు. ఎస్మాప్రయోగం విధుల నుంచి తొలగిస్తాం అన్న ప్రయత్నాలన్నీ విఫలం అయ్యాయని, అరెస్టులు, నిర్బందాలు ఉద్యమాలను ఆపలేవని నిరూపించిన అంగన్వాడి అక్క చెల్లెమ్మలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ మెంబర్ సిహెచ్ ముత్యాలు, ప్రైవేట్ హెల్త్ వర్కర్ సంతోష్, అలాగే సిఐటియు అనుబంధ సంఘ అంగన్వాడి ప్రాజెక్టు లీడర్స్ డి శ్యామల, కలగాడ వెంకటలక్ష్మి, లక్ష్మి, డి.జయలక్ష్మి, ఏఐటీయూసీ అనుబంధ సంఘ అంగన్వాడి ప్రాజెక్టు లీడర్ వి.మాణిక్యం, కే.సుశీల తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పరిశీలన

విశాలాంధ్ర - తెర్లాం : విజయ రాం పురం (బూరిపేట) లో నిర్వ హించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 కార్యక్రమాన్ని పరిశీలించిన మండల అభివృద్ధి అధికారిగ ఈ సంద ర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ వైద్యం ఏ విధంగా అందిస్తున్నారు? అన్ని వసతులు సక్రమంగా నిర్వహించడం జరిగినదా? వైద్య పరీక్షలు సక్రమంగా చేస్తున్నారా? లేదా? అని అని వైద్యం కోసం వచ్చిన వారిని అడిగితెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరినీ ఆరోగ్య వంతంగా తీర్చుట కొరకు ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని, అందుకే వైద్యం కోసం ప్రజల సొంతఊరికి వచ్చి ప్రత్యేక వైద్య బృందంవారు తనిఖీలు నిర్వహించి, తగు పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం జరుగుతుందని, ఇక్కడ వైద్యం చేయడం సాధ్యంకాకపోతే సరయిన వైద్యం కోసం రిఫర్ చేయడం జరుగుతుందని, మరియు కార్యక్రమం సద్వినియోగం చేసుకుంటున్న వారికి అభిందించడం జరిగింది.

వైఎస్సార్సీపీ మండల యువజన అధ్యక్షుడిగా అల్లు సుధీర్

సుధీరుకి పార్టీ కండువా వేసిన ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : వైఎస్సార్సీపీ ఎస్.కోట మండల యువజన అధ్యక్షుడిగా ధర్మవరం గ్రామానికి చెందిన అల్లు సుధీర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎస్.కోటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు యువజన మండల అధ్యక్షుడు సుధీరుకి పార్టీ కండువా వేసి క్రియాశీలక నాయకులు, కార్యకర్తలకు పరిచయం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లోని ధర్మవరం గ్రామానికి చెందిన సీనియర్ నేత, మాజీ సర్పంచ్ స్వర్గీయ అల్లు రాధబాబు కుమారుడు సుధీర్ అని తెలియజేసారు. ఇక నేటి నుండి మండల పరిధి గ్రామాల్లో వైఎస్సార్సీపీ మండల యువజన నేత సుధీర్ పర్యటించి సుశిక్షితులైన యువ నేతలను కమిటీ సభ్యులుగా నియామకం చేపట్టనున్నారని, నియమితులైన కమిటీ సభ్యులు సైనికుల్లా పని చేయాలని, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్ర ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారం, వదంతులను తిప్పి కొట్టి పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సీనియర్ నాయకులు కూనిరెడ్డి వెంకటరావు, సేనాపతి చంద్రరావు, షేక్ రెహ్మాన్, అల్లు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర - పాచిపట : జగనన్న పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పాచి పెంట మండల పరిషత్ అధ్యక్షురాలు బి .ప్రమీల అన్నారు. మండలంలో గల పద్మాపురం గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ ప్రమీల ప్రజల ఉద్దేశించి మాట్లాడారు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు నిర్వహించు కొని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యం అందుకోవాలని అన్నారు ఏ ప్రభుత్వము పేద ప్రజల కోసం ఆలోచించడం లేదని జగనన్న ప్రభుత్వం మాత్రం ప్రజల ఆరోగ్య కోసం అహర్నిశల కృషి చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరనాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

పాపమ్మ వలసలో వికసిత్ భారత్

విశాలాంధ్ర - సీతానగరం : మండలం లోని పాపమ్మ వలస గ్రామ పంచాయతీలో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. వీక్షిత్ భారత్ సంకల్పయాత్ర గూర్చి ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ లు వివరించారు. వివిధ విభాగాలనుండి అధికారులు, వివిధ సంస్థలకు చెందినవారు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలతో పాటు వైద్య శిబిరాలు నిర్వహించారు. అయుష్మాన్ కార్డులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, సర్పంచ్ గౌరునాయుడు సెక్రటరీలు పైడిరాజు,శ్రీనివాసరావు,సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు

వైసీపీలో 50 మంది జనసైనికులు చేరిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని గాజులరేగ ప్రాంతానికి చెందిన 50 మంది జనసైనికులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను వేసి సాధారంగా వైసీపీలోకి వీరభద్ర స్వామి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై అనేకమంది జనసైనికులు ఈరోజు పార్టీలోకి చేరడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. వారందరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామన్నారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా ప్రజాసేవ చేయడమే తమ అభిమ తమని పేర్కొన్నారు. 2019 ఎన్నికల అనంతరం తాను గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు, సీనియర్ కార్పొరేటర్ కేదారశెట్టి సీతారామమూర్తి, యువజన అధ్యక్షుడు అల్లు చాణిక్య, నడిపల్లి ఆదినారాయణ, కనుగల రాజా,జమ్మాన శ్రీనివాస్, గార సత్యనారాయణ, బోడ సింగి ఈశ్వరరావు, జమ్ము మధు తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ నాయకుడు దందా.. తహసిల్దార్‌కి ఫిర్యాదు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని బొద్దాం గ్రామంలో అధికార వైయస్సార్ పార్టీ గ్రామ ఉపసర్పంచ్ స్వర్ణ పూడి వెంకటరావు దందా చేస్తూ తమ ఆదినంలో ఉన్న ఇల్ల స్థలాన్ని ఆక్రమిస్తున్నాడని మంగళవారం మండల తహసిల్దార్ కె. ప్రసన్నకుమార్ కి గ్రామానికి చెందిన సోము నాగమణి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అలాగే బొద్దాం రెవిన్యూలో మెట్ట పోరంబోకు సర్వే నంబర్ 105/2లో స్థానిక పశువుల ఆసుపత్రి ప్రహరి గోడకు ఆనుకుని ఉన్న స్థలంలో ఎప్పటినుంచో పశువులను కట్టుకుంటున్నామని ఆస్థలంపై కన్నేసి అధికార పార్టీ నాయకుడినని జులుంచేసి ఎటువంటి అనుమతులు అధికారులు ఇచ్చిన పత్రాలు లేకుండానే తమకు కావలసిన అనుచరులయిన దూదేకుల కులానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ (అలియాస్) పెంటమ్మకి ఆస్థలం అప్పగించేందుకు సిద్ధమయ్యాడని, తన ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ ఆ స్థలాన్ని మేము చెప్పిన వారికి అధికారులు ఇచ్చారని ఏ అధికారులు లేకుండానే తానె స్వయంగా రాళ్లు పాతి ఆక్రమణకు పాల్పడుతున్నాడని సోము నాగమణి తహశీల్దార్ ముందు తన ఆవేదనను వెల్లబుచ్చింది. అలాగే అక్రమ దందాలకు పాల్పడుతున్న వ్యక్తిపై చట్టపరిమైన చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఈ విషయంపై స్పందించిన తహసిల్దార్ కే. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ బొద్దాంలో ఇదివరకే 26 మంది దూదేకుల కులస్తులకు ఇళ్ల స్థలాలు అప్పగించడం జరిగిందని ఇకపై ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలకు పాల్పడి ఎవరైనా ఆక్రమించాలని చూస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన లోకేశ్ జన్మదినవేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం నియోజకవర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఇంచార్జి విజయ్ చంద్ర కేకునుకోసి అందరికీ పంచిపెట్టారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపి నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బోను దేవీచంద్రమౌళి, పోల సత్యనారాయణ,బినీ తారాం,నారాయణరావు, రౌతువేణుగోపాలనాయుడు, గౌరజాన చంద్రమౌళి, రెడ్డి సింహాచలం నాయుడు,బిశ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. ఆయన జన్మదిన సంధర్భంగా జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

వైద్య శిబిరాలను మలేరియా అధికారి పరిశీలన

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సంబరజాతర సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను జిల్లా మలేరియా అధికారి (డిఎంఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మంగళవారం పరిశీలించారు. ఏ విధమైన ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు శిబిరం వద్ద వైద్య సేవలు వినియోగించు కుంటున్నారు. వారికి అందజేసిన చికిత్స వివరాలు ఒపి నిర్వహణ రికార్డులో పరిశీలించారు. అక్కడ మందులను తనిఖీ చేశారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో ఏ విధమైన వైద్య సేవలు అందుబాటులో ఉంచారు వాటి వివరాలపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. షిఫ్టులు వారీగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు. జనసమూహం ఎక్కువగా ఉన్నందున వైద్య సేవలు అందజేయడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. 104 వాహనం అందులో మందులు, పరికరాలు పరిశీలించారు. అనంతరం శంబర పిహెచ్సి తనిఖీ చేసారు. ల్యాబ్ పరీక్షల రికార్డులో జ్వరాలు నమోదు వివరాలు, నివేదికలు పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ పిఎల్. రఘు కుమార్, ఎంవి. కిరణ్ కుమార్, ఏఎమ్ఓ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ఎం.ఈశ్వరరావు, వైద్య సిబ్బంది ఉన్నారు.

సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనది

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనదని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. మంగళవారం వాసవి క్లబ్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలలో భాగంగా నూతన కమిటీ ఏర్పాటయింది. ఎన్నికైన కొత్త కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. వాసవి క్లబ్ సేవా సంస్థగా మంచి పేరు ప్రఖ్యాతలను పొందిందన్నారు. ఈ క్లబ్ ద్వారా ఆర్యవైశ్యులకు అలాగే సమాజ హితానికి అనేక ప్రయో జనకర కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లిన అన్నదాన సత్రములు గాని చౌల్ట్రీల నిర్వహణ లో ఆర్యవైశ్యులు అగ్ర భాగాన నిలిచి నిర్వహిస్తూ ఉండడం గొప్ప విషయం అన్నారు. పూర్వం నుండి సమాజ సేవతో పాటు వితరణ కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్న ఆర్యవైశ్యులు అభినందనీయులని అన్నారు. ఎంతో ఆప్యాయత అభిమానాలను కలిగి సమాజ సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తున్నారన్నారు. ఆర్యవైశ్యుల సహకారం లేనిదే ఏ కార్యక్రమం జరగదన్నది జగద్విదితమన్నారు. పూర్వం నుంచి వస్తున్న గౌరవాన్ని కాపాడుకుంటూ ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అందుకు తాము కూడా సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఎం రవికుమార్, జిల్లా గవర్నర్ ఏ సాంబమూర్తి, పూర్వ అధ్యక్షులు కందుల సంతోష్, కార్యదర్శి సముద్రాల నాగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షులు చెన్న బుచ్చి జనార్దన్ రావు, కార్యదర్శి కట్టమూరి రత్నారావు, కోశాధికారి విన్నకోట రమేష్, విజయ్ కుమార్, ఆలవెల్లి శేఖర్, డిమ్స్ రాజు ,గుప్తా తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - బెలగాం : గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. గరుగుబిల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గరుగుబిల్లి మండలం గిజబ గ్రామానికి చెందిన మరడాన తవిటి నాయుడు (50) మద్యానికి బానిసైనాడు. ఇద్దరు ఆడపిల్లలు వున్నారు నువ్వు రోజు తాగి వస్తే ఎలా అని భార్య మందలించేది. అదే క్రమంలో సోమవారం తాగి రావడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దీనితో మనస్తాపం చెంది సోమవారం రాత్రి 10.30 గం.ల ప్రాంతంలో ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన అతని భార్య108 వాహనంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తీసుకుని రాగా వైద్యులు చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. గరుగుబిల్లి పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్. ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలో స్థానిక తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు కలిసి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. జామిలోని శ్రీవేంకటేశ్వర కళ్యాణ మండపంలో లోకేష్ పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు వర్రిరమణ, దనియాల పైడిరాజు, పార్లమెంటరీ పార్టీ మహిళా విభాగ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మితో పాటు సీనియర్ నేతలు జి. ఎర్నాయుడు, రాయవరపు శ్రీను, తెలుగుయువత అధ్యక్షుడు రాయవరపు శంకరరావు, ఎల్.అప్పారావు, కొత్తలి శ్రీను, చుక్క సూర్యనారాయణ, కొత్తలి రాధాకృష్ణ, సన్యాసిరావు, గొల్లు ఎర్నిబాబు, సిహెచ్.రామకృష్ణ, వర్రి వెంకటరావు, బాలాజీ, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పాటూరు గ్రామంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు శృంగవరపుకోట ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి వేపాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ బీసీ సెల్ ముఖ్య నాయకులు లోకేష్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ,కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి,మండల పార్టీ ఉపాధక్షులు పోతల వెంకటరమణ, దాలి నాయుడు మాస్టర్, గుంటపల్లి దేముడు నాయుడు, నాగిరెడ్డి ముత్యాలనాయుడు,గోకేడ అచ్చెం నాయుడు (మద్దాలు), గోకేడ నాగభూషణం, బోజంకి మహేశ్వరరావు, రంధి మహేశ్వరరావు, జాగరపు రాము, జాగరపు దేముడు, గోకెడ సత్యం, నిరుజోగి బంగారు నాయుడు, రావాడ రాము జనపురెడ్డి శ్రీను, పాటూరు అప్పలనాయుడు, నిరుజోగి అమ్మతల్లినాయుడు, గొంప రమణ, గొర్రిపోటు రాము, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 26న జిల్లాలో ట్రాక్టర్/ బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - బెలగాం : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) సమన్వయ కమిటీ సమావేశం స్థానిక బైపాస్ కాలనీ రోడ్డులో గల రైతు కూలీ సంఘ భవనంలో మంగళవారం సమన్వయ కమిటీ కన్వీనర్ బంటు దాసు ఆధ్వర్యంలో ఎఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బి. నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మోసగిస్తోందని, వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ తదితర కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని, అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారుస్తూందని ప్రశ్నించిన వారి పై కేసులు, వేధింపులు సాగిస్తూ, ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని విమర్శించారు. మోడీ పాలనలో అదానీ, అంబానీలు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులపాలై ఈ పదేళ్లలో సుమారు 1లక్షా 50వేల మంది బలవన్మరణానికి పాల్పడ్డారని, బిజెపి 2వసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 26% ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. ఈ విధానాలను నిరసిస్తూ ఈనెల 26వ తేదీ రిపబ్లిక్ డే రోజున దేశవ్యాప్తంగా ట్రాక్టర్/ బైక్ ర్యాలీలు జరపాలని సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్.కె.ఎం), కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చాయని, అన్ని జిల్లాలలో రైతు, కౌలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, కలిసి వచ్చే ఇతర సంఘాలు జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, బైక్ ర్యాలీలు నిర్వహించాలని కోరుతున్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి టి. జీవన్న, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. రామస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా సహాయ కార్యదర్శి ఎం. భాస్కరరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఈవి నాయుడు, రైతు కూలీ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్. విశ్వేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు బోను చంటి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బుధవారం 24, జనవరి, 2024

సిఎం సభను విజయవంతం చేయండి

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

విశాలాంధ్ర - రాజాం : ఈనెల 27న తగరపు వలసలో జరిగే సిఎం జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. రాజాం నియోజక వర్గ సమావేశం స్థానిక కళ్యాణ మండపంలో నియోజక వర్గ ఇన్చార్జ్ తలే రాజేష్ అధ్యక్షత న మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలో 34 నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికలకు సిద్ధం అనే నినాదంతో సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభలకు పార్టీ క్యాడర్ అంతా పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు.సిఎం జగన్మోహన్ రెడ్డి ఉత్తరాం అభివృద్ధి కి ఎంతో కృషి చేశారన్నారన్నారు.. శ్రీకాకుళం ఉద్దాన ప్రాంతంలో త్రాగునీరు ప్రాజెక్టు , కిడ్నీ రీసెర్చ్ సెంటర్ మొదలుకొని మూలపేట పోర్ట్ వంటి అభివృద్ధి పనులు చేపట్టారన్నారు.విజయనగరం జిల్లాలో మెడికల్ కళాశాల, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ , గిరిజన విశ్వవిద్యాలయం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు విశాఖ పరిపాలన రాజధానిగా ప్రతిపాదించి ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు.సమావేశంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గ శాసనమండలి సభ్యుల, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పలాస కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులి రాజు), శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్ మోహన్ రావు, నియోజకవర్గంలో గల ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ ఇంచార్జ్ లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

కడవరకు తోడుంటానని..కడతేరావా..నాన్నా..!

- నెల్లిమర్లలో జామికి చెందిన విద్యుత్ ఉద్యోగి మృతి - కన్నీటి పర్యంతమవుతున్న తల్లిదండ్రులు

విశాలాంధ్ర - జామి : ఒక్కగానొక్క కొడుకు ఎంతో ప్రేమగా చూసుకున్నారు. వ్యవసాయం చేస్తునే కొడుకును ప్రయోజకున్ని చేయాలని భావించారు. తల్లిదండ్రుల కష్టాన్ని, తన ఉద్యోగాన్ని అవసరాన్ని గుర్తించి ఈకొడుకు ఎట్టకేలకు విద్యుత్ శాఖలో జెఎల్ఎంగా ఉద్యోగం సాదించాడు. తమ కొడుకును మురిసిపోతున్న ఆతల్లిదండ్రులను ఉద్యోగం వచ్చిన రెండు ఏళ్ళకే వదిలి తిరిగిరాని లోకానికి వెళ్ళిపోయాడు. తల్లిదండ్రులను కన్నీటిలో ముంచేశాడు... వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రమైన జామికి చెందిన రెడ్డి కోటరావు(27) రెండేళ్ళ క్రితం విద్యుత్శాఖలో జెఎల్ఎం (గ్రేడ్-2)గా నెల్లిమర్ల మండలంలోని గూనూరు సబ్ స్టేషన్లో విదుల్లో చేరాడు. వ్యక్తి గతంగా జామిలోని ఎంతో మంచి వ్యక్తిగా పేరుసాదించాడు. ఉద్యోగం వచ్చినా స్నేహితులను మాత్రం వదిలిపెట్టకుండా అందరితో కలుపుగోలుగా ఉండేవాడు. విద్యుత్ శాఖలో పనిచేయాలనే తన కోరికను ఎట్టకేలకు నెరవేర్చుకున్నాడు. తమ కుమారుడు మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాడని, ఇక పెళ్ళి చేయాలనేఆ లోచనలో తల్లిదండ్రులు ఉన్నారు. కానీ వీరి ఆప్యాయతలను చూసి విదికి కన్నుకుట్టింది. విద్యుత్ షాక్ రూపంలో విదినిర్వహణలో ఉండగానే కోటరావును మృత్యువు కాటేసింది. ఈవిషయం తెలుసుకున్న జామి వాసులు ముఖ్యంగా ఆయన నివాసముంటున్న కొత్తలివీది వాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. మొన్న జరిగిన పండగలో అందరితో కలిసి చలాకీగా తిరిగిన కోటరావు మరికలేడనే విషయం తెలుసుకుని బోరున విలపిస్తున్నారు. కోటరావుకు తల్లి కృష్ణమ్మ, తండ్రి సన్యాసప్పడు ఉన్నారు. అలాగే అతనికి అక్క ఎర్నమ్మకు వివాహమయింది.

వీరేష్ దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కురుపాం : తెలుగు దేశం పార్టీ జాతీయ కార్యదర్శి , మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం ఉదయం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కేక్ ఏర్పాటు చేసి మాజీ మంత్రి శత్రుచర్ల విజయ రామరాజు చేతులు మీదుగా మాజీ ఎంపీ వైరిచర్ల ప్రదీప్ దేవ్ తో కలిసి కట్ చేశారు.అనంతరం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంనుంచీ స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం నాకు ర్యాలీగా వెళ్లి రోగులకు పళ్ళూ, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ డొంకాడ రామకృష్ణ, అరకు ఎస్టీ సెల్ నాయకులు నందివాడ క్రృష్ణ బాబు, మాజీ సర్పంచ్ ఆర్థిక, విప్లవ కుమార్, సీనియర్ నాయకుడు బలగ రామకృష్ణ , ధోనీసేన నాయకులు కండ్లకు మల్లేశ్వరరావు, ఎన్.వంశీ, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4,04,031 మందికి వైఎస్ఆర్ ఆసరా

రూ.252.31కోట్లు జమ చేసిన సిఎం జగన్మోహనరెడ్డి

విశాలాంధ్ర - విజయనగరం : వైఎస్ఆర్ ఆసరా పథకంలో భాగంగా జిల్లాలోని 4,04,031 మంది డ్వాక్రా మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి రూ.252.31 కోట్లు జమ చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో, నాల్గవ విడత క్రింద జిల్లాలోని 36,507 సంఘాలకు ఈ మేరకు నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అనంతరం, ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును మహిళా సంఘాల సభ్యులకు కలెక్టరేట్ విసి హాలులో అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఎంఎల్సి డాక్టర్ పి.సురేష్బాబు, ఎంఎల్ఏలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి : డిఆర్డిఏ పిడి కల్యాణ చక్రవర్తి

ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా, చేయూత, సున్నీ వడ్డీ తదితర సంక్షేమ పథకాల ద్వారా అందిస్తున్న సొమ్ముతో స్వయం ఉపాధి యూనిట్లను స్థాపించి, ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలు కృషి చేయాలని డిఆర్డిఏ పిడి కల్యాణ చక్రవర్తి కోరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు మూడు విడతలుగా వైఎస్ఆర్ ఆసరా చెల్లించడం జరిగిందని, ప్రస్తుతం నాలుగో విడత నిధులను ముఖ్యమంత్రి విడుదల చేశారని చెప్పారు. మూడు విడతలుగా కలిపి సుమారు రూ.754.13 కోట్లను ఇప్పటివరకు పొదుపు మహిళల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. నాలుగో విడత క్రింద మరో రూ.252.31 కోట్లను ఈ రోజు సిఎం విడుదల చేశారని చెప్పారు. అన్ని మండలాల్లో వైఎస్ఆర్ ఆసరా ఉత్సవాలను నిర్వహించి, ఈ నిధులను జమ చేయడం జరుగుతుందని పిడి తెలిపారు.

ఘనంగా టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో వారి పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి యువనేతకు గొంప క్రిష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ కష్టంలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కోసం యువత భవిత కోసం యువగళం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూర్చి, అలుపెరిగిన పోరాటం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన లోకేష్ పుట్టినరోజు నాయకులు, కార్యకర్తల నడుమ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శృంగవరపుకోట మండలం, బొడ్డవర పంచాయతి రాజీపేట గ్రామానికి చెందిన జుత్తాడ జగదీశ్ అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారని, తను ఒక పేద విద్యార్థి, తల్లి రోడ్డు ప్రమాదంలో మరణించారని, తండ్రి అంధుడు అని విషయం తెలుసుకొన్న గొంప క్రిష్ణ తన వంతుగా రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ జన్మదిన వేడుకలలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండలం పార్టీ అధ్యక్షులు), రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), గుమ్మడి భారతి (నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు), జనపరెడ్డి ఈశ్వరరావు (విశాఖ పార్లమెంట్ కమిటీ మెంబెర్), ఆడారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు(ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), ఆడారి ఉమామహేశ్వరరావు (గోపాలపల్లి సర్పంచ్), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావు (వసి మాజీ సర్పంచ్), మండా త్రినాధ్ (మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), కిలపర్తి హరి (ఐటీడీపీ అధ్యక్షులు-ఎస్.కోట), యలమంచిలి అక్కునాయుడు పాల్గొన్నారు.

పరిమితికి మించి వాహనాలు నడపరాదు

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో సంబర గ్రామంలో ఆర్టీవో సి. మల్లికార్జున రెడ్డి ఆదేశాల మేరకు శంబర గ్రామానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిమితికి మించి వాహనాలలో భక్తులను ఎక్కించకుండా నడపాలని సూచించారు. వ్యక్తిగత ,ప్రైవేట్ వాహహనాలలో ప్రయాణించే వాహన చోదకులు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు త్రిబుల్ రైడింగ్ లు చేయ కుండా పర్యవేక్షించారు. జాతర సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవగాహన కల్పిస్తూ పరిమితులు లేని వాహనాలుకు కేసులు కట్టడం ఫ్రంట్ సీటు సిట్టింగ్ కూడా లేకుండా చేసి భక్తులకు ఇబ్బంది కలగ కుండా ప్రమాదాలు జరగకుండా ముందుగా డ్రైవ్ నిర్వహించడం జరిగింది. మొత్తం రవాణా శాఖ నిర్వ హించిన స్పెషల్ డ్రైవ్ లో ముగ్గురు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సాలూరు జేవీఎస్ ప్రసాద్, జి సత్యనారాయణ, పార్వతీపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ స్పెషల్ డ్రైవులు నిర్వహించారు.

జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగిన లోకేశ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం : టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మంగళవారం జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో మాజీఎమ్మెల్సీ, టీడిపి అధికార ప్రతినిధి డి.జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.జగదీష్, చిరంజీవిలలు కేకునుకోసి అందరికీ పంచిపెట్టారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి, సీతానగరం,పార్వతీపురం పట్టణ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, గుంట్రెడ్డి రవికుమార్, పార్వతీపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు దొగ్గ మోహనరావు, టీడీపినాయకులు కెంగువ ప్రదీప్,బడే గౌరునాయుడు, మరిశర్ల కార్తీక్, జగన్, రవికుమార్, జాగాన ధనుంజయనాయుడు, పాలకొండ రాజశేఖర్, సబ్బాన జగన్నాధం, మర్రాపు శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

కేట్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : పోటీ పరీక్షలతో విద్యార్థులను ముందంజలో నిలబెట్టే శ్రీ చైతన్య విద్యా సంస్థ స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు క్యాట్ (నాలెడ్జిఎసెస్మెంట్ టెస్ట్)లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి సంస్థ యొక్క కీర్తిని పెంచుతూ 40 వేలకు పైగా నగదును, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను సాధించారని పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు విద్యార్థులకు అభినందనలను తెలియజేస్తూ క్యాట్ పరీక్ష వివరాలు అందించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీధర్ బాబు మాట్లాడుతూ క్యాట్ పరీక్షలో మొత్తం 40 వేల రూపాయలు నగదును విద్యార్థులు గెల్చుకోవటం జరిగిందని, (మ్యాథ్స్ఎసెస్మెంట్ టెస్టు)లో 12 వేల రూపాయలు (ఫిజిక్స్ ఎసెస్మెంట్ టెస్ట్) లో 6,000, రూపాయలు (కెమిస్ట్రీ ఎసెస్మెంటెస్ట్)లో 24 వేల రూపాయలు, 110మంది విద్యార్థులకు మెడల్స్ 111మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని ఆ విద్యార్థులకు తమ అభినందనలను అందజేశారు. అదే విధంగా క్యాట్ పరీక్షల్లో విజయాన్ని సాధించిన విద్యార్థులను మరియు వారికి శిక్షణ ఇచ్చిన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ ఉపాధ్యాయ వర్గాన్ని పాఠశాల డీన్లు సత్యనారాయణ , సాయి కిషోర్ , అప్పలనాయుడు, సూర్య చంద్ర లు అభినందనలను తెలియజేసి, ఈ విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

అంబరాన్నంటిన పోలమాంబ అమ్మవారి సిరిమాను శంబరం

పోటెత్తిన భక్తజనం - అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు

అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న రాష్ట్ర డిప్యూటి సీఎం రాజన్నదొర

విశాలాంధ్ర - మక్కువ/పార్వతీపురం/సాలూరు రూరల్ : పార్వతీపురంమన్యంజిల్లా సాలూరు నియోజకవర్గం మక్కువమండలం శంబర గ్రామంలో వెలసిన ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి, గిరిజనుల ఆరాధ దేవత శ్రీశ్రీశ్రీ శంబర పోలమాంబ అమ్మవారిజాతర మంగళ వారం నాడు ఘనంగా జరిగింది.మంగళవారంనాడు శంబర అమ్మవారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమశాఖామంత్రి పీడిక.రాజన్నదొర అమ్మవారికి పట్టు చీర, కుంకుమ పసుపులను సమర్పించి మొక్కులు తీర్చుకొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా డిప్యూటీ సీఎంకు ఆలయ అర్చకులు ఈవోలు,సిబ్బంది పూర్ణకుంభంతో డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికి సత్కరించారు. శంబర జాతర ప్రతీఏడాది సంక్రాంతి పండుగ తరువాత వచ్చే మంగళ వారం ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న సంగతి తెలిసిందే.జాతర ఉత్సవంలో సోమవారంనాడు తోలేళ్ళఉత్సవం జరగ్గా,మంగళవారం సిరిమాను సంబరం అంబరాన్ని తాకేలా అమ్మవారికి జేజేలు పలుకుతూ భక్తులు నడిపించారు.సిరిమానురథంపై పూజారి జన్నేటి భాస్కరరావు అధిష్టించిన తరువాత పూజలు నిర్వహించి సిరిమాను ఉత్సవాన్ని సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రారంభించారు. ఆంధ్ర,ఒడిశా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల నుంచి లక్షమందికిపైగా భక్తులు విచ్చేసి సిరిమాను సంబరంను తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారంనాడు తోలేళ్ళఉత్సవముతో జాతర ప్రారంభమై, మంగళవారం సిరిమానోత్సవం,బుధవారం అనుపోత్సవ ముతో జాతర ముగుస్తుంది. పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం నాడు సిరిమాను సంబరంను, అమ్మవారిని పార్వతీపురం మన్యంజిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఆర్డీఓ కే.హేమలత,అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్,పార్వతీపురం డిఎస్పీ సునీల్ షరోన్, దిశ డిఎస్పీహర్షిత, ఏఆర్ డిఎస్పీ శేషాద్రి, ఎస్సీ,ఎస్టీ డిఎస్పీ మురళీదర్,పాలకొండ డిఎస్పీ కృష్ణారావు, జిల్లా దేవదాయ ధర్మదాయ శాఖ అధికారి డివివి ప్రసాద్, ఎక్జిక్యూటివ్ అధికారి నారాయన, జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ మువ్వల లక్ష్మణరావు, డిఈలుపూడి హరి,కిషోర్, అనంతరావు, సాలూరు ఏడీఈ లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, లైన్ ఇనస్పెక్టర్ రవికుమార్, జెడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మావుడి గంగునాయుడు, సాలూరు సీఐ ధనంజయరావు,పార్వతీపురం సిఐ రవి కుమార్,మక్కువ ఎస్ఐ నర్సింహమూర్తి, ఎంపిటీసి తీళ్ళ పోలినాయుడు, మక్కువ ఎంపిపి మర్రి పారమ్మ, ఏఎంసి చైర్మన్ దండి అనంత కుమారి, దండి శ్రీనివాసరావు,ఎంపిడిఒ సూర్యనారాయణ, తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ, ఈఓపిఆర్డీ దేవ కుమార్, తీళ్ల పోలినాయుడు, పూడి దాలి నాయుడు

తదితరులు పాల్గొన్నారు. టీడీపి మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే అర్ పి భంజ దేవ్, మాజీ ఎంపిపి పెంటతిరుపతిరావు తదితర టీడీపీ నాయకులు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు. ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేశారు. సిరిమాను సంబరం జరిగే సమయంలో, గుడినుండి అమ్మవారు ఘటాలని తీసుకొని వచ్చినపుడు, పూజలు నిర్వహించి పూజారిని సిరిమాను దగ్గరకు తీసుకొని వచ్చిన సమయంలో పోలీసులు పెద్ద ఎత్తున ఉండి రోప్ పార్టీల మధ్య ఏటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడంతో జాతర సజావుగా జరిగింది.పార్వతీపురం ఆర్డీఓ కే.హేమలత,అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్,పార్వతీపురం డిఎస్పీ సునీల్ షరోన్, దిశ డిఎస్పీహర్షిత, ఏఆర్ డిఎస్పీ శేషాద్రి, ఎస్సీ,ఎస్టీ డిఎస్పీ మురళీదర్,పాలకొండ డిఎస్పీ కృష్ణారావు,సిఐలు, ఎస్ఐలు మంగళ వారం ఉదయం నుంచి సిరిమాను సంబరం పూర్తయ్యేవరకు దగ్గరుండి తగు సూచనలు సలహాలు ఇస్తూ కార్యక్రమం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు.

చిట్టంపాడు గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు

వాహనం సమకూర్చినది ఆసుపత్రి వైద్యులే :

డీఎం అండ్ హెచ్ ఓ భాస్కరరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఎస్.కోట మండలం, చిట్టంపాడులో మంగళవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.భాస్కరరావు తెలిపారు. జిల్లా మలేరియా నివారణా అధికారి వై.మణి ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్య నిపుణులతో సహా డాక్టర్ శిరీష, డాక్టర్ హారికతో కూడిన వైద్యుల బృందం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. వీరిలో 48 మంది పురుషులు, 52 మంది మహిళలు, ఇద్దరు గర్భిణులు, ముగ్గురు బాలింతలు, 16 మంది చిన్న పిల్లలకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించగా, ఒక్కరు మాత్రమే మలేరియా వ్యాధితో బాధపడుతున్నట్లు తేలిందన్నారు. అతనికి మలేరియా చికిత్సను అందించామని,

రక్తం తక్కువగా ఉన్న ఇద్దరు గర్భిణులకు ప్రత్యేక చికిత్సను అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అలాగే చర్మ వ్యాధితో బాధ పడుతున్న ఐదుగురికి, దగ్గ జలుబుతో బాధ పడుతున్న ఇద్దరు చిన్నారులకు తగిన వైద్య చికిత్సను అందించినట్లు వివరించారు. గ్రామంలో నీటి నమూనాను తీసుకున్నామని, గిరిశిఖర గ్రామమైన మూలబొడ్డవర పంచాయితీ పరిధిలోని 16 గ్రామాల్లో ఐదు బృందాలచేత ఇంటింటి సర్వే నిర్వహించి, అవసరమైన వారిని వైద్య శిబిరానికి తరలించి తగిన పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరం వారం రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఇటీవల చోటు చేసుకున్న మరణాలపై, వైద్య కళాశాల నుంచి ఆర్ఆర్టి బృందాన్నిఏర్పాటు కారణాలను అన్వేషించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పదిరోజులపాటు క్షేత్రస్థాయి సిబ్బంది చేత గ్రామాల్లో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. మరికొందరు వైద్య నిపుణులతో బుధవారం కూడా గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామానికి చెందిన గిరిజన బాలుడు మరణంపై, మంగళవారం వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన వివరణ ఇచ్చారు. ఏస్పిరేషన్ నిమోనియో కారణంగా మరణించిన బాలుడి మృతదేహాన్ని తరలించేందుకు ఎస్.కోట వైద్యాధికారి స్వయంగా, తన సొంత ఖర్చుతో ప్రయివేటు వాహనాన్ని సమకూర్చారని, మృతదేహంతో పాటు బొడ్డవర గ్రామం వరకు వైద్య సిబ్బంది కూడా వెళ్లారని, ఈ విషయంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించ లేదని డిఎంఅండ్హెచ్ఓ భాస్కరరావు స్పష్టం చేశారు.

రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం : కిమిడి నాగార్జున, అతిధి గజపతి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున, విజయనగరం నియోజకవర్గం ఇంచార్జ్ అతిథి గజపతి అన్నారు మంగళవారం ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జరిగిన జయహో బీసీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1982లో రాష్ట్రంలో ఉన్న పేదలను ఆదుకోవడానికి దివంగత ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగింద న్నారు. పార్టీ ని స్థాపించిన తొమ్మిది నెలలోనే ప్రజలు ముఖ్యమంత్రిని చేశారన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కింద న్నారు. అనంతరం చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన తరువాత అట్టడుగు ఉన్న వారిని కూడా ఆదుకోవడం జరిగిందన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో ఎన్నో సంక్షేమ పథకాలను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ఎంతోమంది బీసీ నాయకులను రాజకీయంగా ముందుకు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. గ్రామాల్లో ఉన్న వెనుకబడిన బీసీలకు ప్రతి కార్యకర్త అండగా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో జిల్లాలో ఎటువంటి సంక్షేమ పథకాలు చేపట్టారు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. తాను అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచనని ప్రజలకు మాట ఇచ్చి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇప్పటికీ 7 సార్లు చార్జీలు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసిన ఘనత జగన్ కు దక్కిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం చంద్రబాబుతోనే సాధ్యమని తాను నిలబెట్టిన అభ్యర్థులందరినీ గెలిపించుకునే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. చంద్రబాబు హయాంలో బీసీలకు 35 శాతం క్యాబినెట్లో స్థానం కల్పించారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల పేరుతో దోపిడీ చేస్తున్నారని తెలియ జేశారు. గతంలో భోగాపురానికి పూసపాటి అశోక్ గజపతిరాజు హయాంలోనే ఎయిర్ పోర్ట్ తీసుకు రావడం జరిగిందన్న విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో విజయనగరం నియోజక వర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు విజయ నగరానికి మొట్టమొదటి సారిగా మంచినీటి కుళాయిలను టిడిపి హయాంలోనే తీసుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిపి.రాజు, బొద్దుల నర్సింగ రావు, ప్రసాదుల వరప్రసాదరావు, కంది మురళి నాయుడు , ప్రసాదుల కనకమహాలక్ష్మి, బేగం, కర్రోతు సుధారాణి, కర్రోతు బంగారాజు, కొండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత నిధులు రూ. 94.33 విడుదల

విశాలాంధ్ర - పార్వతీపురం : వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా జిల్లాలో నాలుగు విడతలలో 378.39 కోట్లు నిధులు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వయం సహాయక పొదుపు సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా పథకం నాలుగవ విడత నిధులను విడుదల చేసారు. జిల్లాలో కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన వైఎస్ ఆసరా నాలుగవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలసి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ స్వయం సహాయక సంఘాలకు 94.33కోట్ల రూపాయల ఆసరా నిధులు చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా నాలుగవ విడతలో జిల్లాలో 16,669 స్వయం సహాయక పొదుపు సంఘాలకు చెందిన 1,83,077 మంది సభ్యులు బ్యాంకు ఖాతాలలో 94.33కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా జమచేసినట్లు తెలిపారు. ఈ పథకం క్రింద జిల్లాకు నాలుగు విడతలలో 378.39 కోట్లు నిధులు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టరు నిశాంత్

కుమార్ తెలిపారు. ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యిచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలలో స్వయం సహాయక పొదుపు సంఘాలకు చెందిన రుణాల మొత్తాలను తిరిగి చెల్లించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో 93.52 కోట్ల రుపాయలు, రెండవ విడతలో 94.32 కోట్ల రూపాయలు, మూడవ విడతలో 95.90 కోట్ల రూపాయలు, నాలుగవ విడతలో 94.33 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం 378.39 కోట్ల రూపాయలను చెల్లించడం జరిగిందని తెలిపారు. స్వయం సహాయక పొదుపు సంఘాలు ప్రభుత్వం కల్పించిన భరోసాతో ఆర్థికంగా పరిపుష్టి కావాలని, డబ్బులను పెట్టుబడిగా పెట్టి స్వయం ఉపాధి పొందాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు వారి కాళ్లమీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా అమూల్, హిందుస్థాన్ లీవర్, ఐటిసి, ప్రోక్టర్ అండ్ గేంబల్, రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, ఆమె కార్ట్, మహేంద్ర తదితర సంస్థలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపాం మార్గాలు చూపడంతో పాటు ఆసరా, చేయూత, సున్నావడ్డీ వంటి పథకాలు అమలు చేస్తూ సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం బాటలు వేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, డిఆర్డిఎ పథక సంచాలకులు పి. కిరణ్ కుమార్, లబ్ది దారులు పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన రుణాలను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి యిచ్చిన మాటప్రకారం నాలుగు విడతలలో తిరిగి చెల్లించినందుకు చాలా ఆనందంగా ఉందని సంఘ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం తిరిగి చెల్లించిన డబ్బులతో తాము చేస్తున్న వ్యాపారాలను అభివృద్ది చేసుకున్నామని, బ్యాంకులు ఎక్కువగా రుణాలు అందిస్తున్నాయని వాటితో వ్యాపారం అభివృద్ది చెంది ఆదాయం పెరిగిందని పార్వతీపురం పట్టణానికి చెందిన గుంట్రెడ్డి లక్ష్మి, కర్రి ఉషారాణి, పైల సుమలత, తాటి లావణ్య, కొల్లి నాగమణి, అడ్డాపుశీల గ్రామానికి చెందిన సుర్ల కాంతమ్మ సంతోషం వ్యక్తం చేసారు.

పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై వార్డ్ మెంబర్లకు శిక్షణ

విశాలాంధ్ర - కురుపాం : గ్రామపంచాయతీ లో అభివృద్ధి ప్రణాళిక పై వార్డ్ మెంబర్ లకు ఈఓపిఆర్డీ జి.రమేష్ బాబు ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. మంగళవారం ఉదయం మండలం పరిషత్ కార్యాలయంలో రిసోర్స్ పర్సన్ కె రామచంద్ర వార్డ్ మెంబర్ లకు వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులు వాటిద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు అందుకోసం వార్షిక అభివృద్ధి ప్రణాళిక ఏ విధంగా రూపొందించాలనే అంశంపై అవగాహన కల్పించారు. 2024బి25 గ్రామ పంచాయతీ వార్షిక ప్రణాళిక పై అవగాహన పరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీ లో వార్డ్ మెంబర్ లు పాల్గొన్నారు.